క్లుప్తంగా

వైఎస్సార్ సీపీలో చేరిక



కలిదిండి: స్థానిక పెద్ద మసీద్ వద్ద ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) తనయులు వినయ్, శ్యామ్‌ల ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యకర్తలు సోమవారం వైఎస్సార్ సీపీలో చేరారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తాము వైఎస్సార్ సీపీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. వారికి వినయ్ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ అయినాల బ్రహ్మాజీ, జెడ్పీటీసీ బొర్రా సత్యవతి, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, వైస్ ఎంపీపీ కట్టా నాగలక్ష్మి, సర్పంచులు మసిముక్కల మారుతి ప్రసన్న, బత్తిన ఉమామహేశ్వరరావు, సానమీనా సరస్వతి, ఎంపీటీసీ నీలి సుమన్, మాజీ ఏఎంసీ చైర్మన్ నీలపాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నేటి నుంచి రైల్వే గేటు మూసివేత

మండవల్లి: మండలంలోని మొఖాసాకలవపూడి–సింగనపూడి రైల్వే ట్రాక్ మరమ్మతులు జరుగుతున్న నేపథ్యంలో ఈనెల 17వ తేదీ ఉదయం 7 నుంచి 19వ తేదీ సాయంత్రం 7 గంటల వరకు మొఖాసాకలవపూడి రైల్వేగేట్ మూసివేస్తున్నట్లు సెక్షన్ ఇంజినీర్ ఎం.శివప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రయాణికులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవలసినదిగా కోరారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

గుడివాడరూరల్: బాల్య వివాహాలను అరికట్టేందుకు ఐక్యంగా పని చేయాలని వెలుగు ఏరియా కో ఆర్డినేటర్ డీటీ సుందరరావు పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయం వద్ద సోమవారం డ్వాక్రా మహిళలు, వీవోలు, సీఈవోలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిగితే డ్వాక్రా మహిళలు, వీవోలు, సీఈవోలు వెంటనే ఉన్నతాధికారులు, సంబంధిత ఐసీడీఎస్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం డ్వాక్రా మహిళలు, వీవోలు, సీఈవోలతో బాల్య వివాహాలను అరకడతామని ప్రతిజ్ఞ చేయించారు. వెలుగు ఏపీఎం దోమతోటి సాంబశివరావు, సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

కైకలూరు: బాల్య వివాహల అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని ఐసీడీఎస్ గ్రేడ్–2 సూపర్‌వైజర్ ఎం.లావణ్య చెప్పారు. వెలంపేట కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో బాల్య వివాహాల నిషేధ చట్టం, వీటి వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థుల తల్లులకు సోమవారం అవగాహన కలిగించారు. బాల్య వివాహాలు చేస్తున్నట్టు తెలిస్తే 1098, 112 టోల్‌ఫ్రీ నంబర్లుకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. అంగన్‌వాడీ కార్యకర్తలు మీనా కుమారి, ఉషా, జెస్సీ, లక్ష్మి, కల్యాణి, సుగణ, చినతల్లి, భవాని, మధుర, భాగ్యలక్ష్మి, వెంకటేశ్వరమ్మ, రమణ, సహాయకులు శ్యామల, కృష్ణవేణి పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

గుడ్లవల్లేరు: స్థానిక ఏఏఎస్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ విద్యార్థులు సాంస్కృతిక ఉత్సవాల్లో ప్రతిభ చాటారు. ఈ విషయాన్ని ఆ కాలేజీ ప్రిన్సిపాల్ ఎస్.రాజశేఖర్ సోమవారం తెలిపారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ కేవీఎస్ఆర్ సిద్ధార్థ ఫార్మాస్యూటికల్ కళాశాలలో 12, 13వ తేదీల్లో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనల్లో తమ విద్యార్థులు ప్రథమ, తృతీయ స్థానాలను సాధించారని పేర్కొన్నారు. ప్రతిభ సాధించిన విజేతలను కాలేజీ మెంటర్ ఎన్.ఎస్.ఎస్.వి.రామాంజనేయులు, అధ్యాపకులు అభినందించారు.

'స్పందన'లో ఫిర్యాదు

పామర్రు: పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై జిల్లా కలెక్టర్‌కు మండల పరిధిలోని జమీగొల్వేపల్లి గ్రామానికి చెందిన కాటూరి వినోదరావు సోమవారం స్పందనలో అర్జీని సమర్పించారు. పంచాయతీలో కొందరు ఉద్యోగుల తీరు సరిగా లేదని, ఈ విషయమై విచారణ జరిపవలసినదిగా అర్జీలో కోరారు.

రేషన్ కార్డుల పంపిణీ

పామర్రు: అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డులు, పెన్షన్‌లను అందజేయటం జరుగుతోందని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని అడ్డాడ సచివాలయం వద్ద అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను సోమవారం పంపిణీ చేశారు. సచివాలయ పరిధిలో దరఖాస్తులు చేసుకున్న 18 మందికి రేషన్ కార్డులను అందజేశామన్నారు. జెడ్పీటీసీ కె.స్వరూపరాణి, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, కో ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, సర్పంచ్‌లు పీ త్రినేత్రి, బి.పరంజ్యోతి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వెండి తాంబూల పాత్ర బహూకరణ

గుడివాడ టౌన్: స్థానిక గౌరీశంకరపురంలో గౌరీశంకర స్వామి దేవస్థానంలో స్వామి వారికి భక్తులు వెండి తాంబూలపాత్ర బహూకరించారు. పట్టణానికి చెందిన భక్తులు గానుగుల కృష్ణకిషోర్ రూ.98 వేలు విలువగల కిలో 286 గ్రాముల వెండి తాంబూల పాత్ర స్వామి వారికి సమర్పించారు. ఆలయ ఈఓ నటరాజన్ షణ్ముగం, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, ఆలయ పాలకవర్గ కమిటీ చైర్మన్ పంచకర్ల వెంకట్, భీమేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ చందరాల హరిరాంబాబు కృష్ణకిషోర్‌ను అభినందించారు. పాలక మండలి సభ్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే కార్పొరేట్ వైద్యం





కంటి పరీక్షలను పరిశీలిస్తున్న ఎంపీ బాలశౌరి, కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే కైలే | వైద్య శిబిరంలో కంటి పరీక్షలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

- ఎంపీ బాలశౌరి, కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే కైలే
- యాకమూరులో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం పరిశీలన

తోట్లవల్లూరు: జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల చెంతకే కార్పొరేట్ వైద్యసేవలను తెచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి అన్నారు. యాకమూరు ఎంపీయూపీ పాఠశాలలో సోమవారం ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన కలెక్టర్ పి.రాజా బాబు, ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. శిబిరం నిర్వహణపై డీఎం అండ్ హెచ్ఓ గీతాబాయి వివరించారు. ఎంపీ మాట్లాడుతూ గతంలో జబ్బు చేస్తే చికిత్స చేయించుకోవటానికి ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యే వారన్నారు. నేడా పరిస్థితి లేదన్నారు. కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు జిల్లాలో విజయవంతంగా నడుస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభిమతమని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. ఉయ్యూరు ఆర్డీఓ విజయకుమార్, ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, సర్పంచ్ గాదె కనకదుర్గ, ఎంపీడీఓ తుంగల స్వర్ణలత, తహసీల్దార్ కుసుమకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు బి.రోజారాణి, పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ సాయిప్రసన్న పాల్గొన్నారు.

కలిదిండి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజారోగ్యానికి రక్షణగా నిలుస్తోందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్ఆర్) అన్నారు. సోమవారం మండలంలోని ఎస్ఆర్‌పీ అగ్రహారంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ బొర్రా సత్యవతి, వైస్ ఎంపీపీ కూసంపూడి కనక దుర్గారాణి, సంతోషపురం ఎంపీటీసీ నంద్యాల ఏడుకొండలు, సర్పంచ్‌లు మాసిముక్కల మారుతి ప్రసన్న, అనపర్తి వడ్డీకాసులు, ఈవోపీఆర్డీ రాజారావు పాల్గొన్నారు.

కైకలూరు: రాష్ట్ర చరిత్రలో నూతన ఆరోగ్య విప్లవాన్ని తీసుకొచ్చి స్ఫూర్తిప్రదాతగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. వరహాపట్నం గ్రామ సచివాలయ వద్ద సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఎంపీపీ అడివి కృష్ణ, జెడ్పీటీసీ కురేళ్ళ బేబీ, సర్పంచ్ ఉప్పలపాటి నాగమణి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, ఎంపీటీసీ పండు గాంధీ ప్రసాద్, సర్పంచులు జయమంగళ కాసులు, ఉలిసి వసంత కుమారి, అల్లూరి మంగారావు, ఏఎంసీ డైరెక్టర్ కొనాల అనిత, కత్తుల రమేష్, ఉప సర్పంచ్ గంగుల ఆంజనేయులు, తహసీల్దార్ మురళీకృష్ణ, ఎంఈవోరామారావు, నాయకులు గొర్ల నాగేశ్వరరావు, బోయిన శ్రీనివాసరావు, బోయిన నాని, నున్న గంధరరావు, నున్న నాగబాబు, అందుగుల యాకోబు, బుసనబోయిన నాగశ్రీను, సచివాలయ, సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ధ్యేయం

ముదినేపల్లి రూరల్: మండలంలోని కోడూరులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ ప్రారంభించారు. ఎంపీడీవో పీ మల్లీశ్వరీ, చినపాలపర్రు సర్పంచ్ మువ్వా జయలక్ష్మి వైఎస్సార్ సీపీనేతలు మోట్రు ఏసుబాబు, బండి చినబాబు, రావన్, దివి సతీష్, పేతు రాజా, తాడంకి రాజేష్, పేర్ని పృధ్వీ పాల్గొన్నారు.

అడ్డాడ(పామర్రు): అడ్డాడ, ఐనంపూడి గ్రామాల్లో జగనన్న ఆరోగ్య ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ పలువురికి ఆరోగ్య సురక్షకిట్లను, కళ్ల జోళ్లను ఉచితంగా అందజేశారు. జెడ్పీటీసీ కె.స్వరూపరాణి, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, సర్పంచ్ పామర్తి త్రినేత్రి, భట్టు పరంజ్యోతి, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ హస్మతుల్లా, పీఏసీఎస్ అధ్యక్షుడు బలుసు హరికిరణ్, ఎంపీటీసీ కారుమంచి నాగమల్లేశ్వరరావు, తాడిశెట్టి శ్రీనివాసరావు, పీ రత్నకుమారి, పార్టీ నాయకులు భట్టు వీర రాఘవులు, పామర్తి వెంటేష్, కూసం పెద వెంకటరెడ్డి, కలపాల నాగరాజు, రాంబాబు, సోషల్ మీడియా కన్వీనర్ ప్రదీప్, తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డి, ఎంపీడీవో వై.రామకృష్ణ, కార్యదర్శి ఆర్.సుబ్రమణ్యం, ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

516 మంది రోగులకు పరీక్షలు

పమిడిముక్కల: మండలంలోని హనుమంతపురం హైస్కూల్‌లో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని సర్పంచ్ కలపాల రాంబాబు ప్రారంభించారు. వైద్యులు అఖిల, బాలాజీ 516 మంది రోగులకు పరీక్షలు జరిపి మందులు అందజేశారు. ఎంపీడీఓ విఠల్ పాల్, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షులు గంగరాజు, మండల పార్టీ అధ్యక్షుడుయలమంచిలి గణేష్, మారపాక మహేష్, పాతూరి చంద్రపాల్, తిరుమలశెట్టి బోసుబాబు, అబ్దుల్ అజీజ్, కాగిత శ్రీరాములు పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: స్థానిక 5వ వార్డు ఎన్టీఆర్ కాలనీ మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌లో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 7 విభాగాలకు చెందిన వైద్యులు ఇక్కడ వైద్య పరీక్షలు నిర్వహించారు. దీంతో పాటు ప్రత్యేకంగా ఈసీ సెల్ కూడా అందుబాటులోకి తెచ్చారు. వీటిని గుడివాడ ఆర్డీఓ పి.పిద్మావతి పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ, సీడీపీఓ విజయఫ్లారెన్స్, డీటీ సుబ్రహ్మణ్యం, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మాదాసు వెంకటలక్ష్మీ కుమారి, నాయకుడు వెంపల అప్పారావు పాల్గొన్నారు.

620 మందికి వైద్య సేవలు

వేములమడ(మొవ్వ): మండలంలోని వేములమడ సచివాలయ పరిధిలోని వేములమడ, మొవ్వపాలెం, కుంపటి గూడెం గ్రామాల నుంచి విచ్చేసిన 620 మంది బీపీ, షుగర్, రక్త పరీక్షలు, కళ్లి పరీక్షలు, కళ్ళ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మొవ్వ పీహెచ్‌సీ పరిధిలో నిర్వహించిన ఈ వైద్యశిబిరంలో డాక్టర్ సీహెచ్ రాజేశ్వరి, డాక్టర్ సీహెచ్ సోమరాజు, డాక్టర్ పీ నిహారిక, డాక్టర్ ఎంఎన్ విజయశ్రీలు వైద్య సేవలను అందించారు. ఎంపీటీసీ, మండల సచివాలయాల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, సర్పంచ్‌లు వేములమడ సీతారామయ్య, సీహెచ్ శివపార్వతి, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో జి.సుధాప్రవీణ్‌లు పర్యవేక్షించగా ఏఎన్ఎంలె, సీహెచ్‌వోలు, ఆశావర్కర్‌లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు సహకరించారు.

పేదల పాలిట పెన్నిధి

మండవల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం పేదల పాలిట పెన్నిధి వంటిదని వైస్ ఎంపీపీ అగస్తి ఆదివిష్ణు, మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బేతపూడి యేసోబురాజు పేర్కొన్నారు. పుట్లచెరువు గ్రామ సచివాలయ పరిధిలోని ఎంపీయూపీ స్కూల్‌లో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ గురుగుబెల్లి వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ సీకే వెంకటరమణ, తహసీల్దార్ కె.రాజ్‌కుమార్, పీహెచ్‌సీ డాక్టర్ అనిల, కార్యదర్శి ఎస్‌వీ రాధిక తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధికి కృషి



మట్టి కలశాన్ని ప్రదర్శిస్తున్న ఎంపీపీ, అధికారులు, ప్రజాప్రతినిధులు

గుడివాడరూరల్: గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) సహకారంతో మండలాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఎంపీపీ గద్దె పుష్పరాణి పేర్కొన్నారు. ఎంపీపీ అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. తొలుత మండలంలోని వివిధశాఖల అధికారులు శాఖలవారీగా పురోగతి, ప్రగతిని వివరించారు. జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ మాట్లాడుతూ మండలాభివృద్ధికి జెడ్పీ నిధులు తీసుకువచ్చి తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం నామట్టి–నాదేశం కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి సేకరించిన మట్టిని ప్రజాప్రతినిధులు, అధికారులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కలశంలో కలిపారు. ఈ కలశాన్ని కేంద్రానికి పంపిస్తామని ఎంపీపీ తెలిపారు. సమావేశంలో గుడివాడ మార్కెట్‌యార్డ్ చైర్మన్ మట్టా నాగమణివిక్టర్, వెంకటరమణ, వైస్ ఎంపీపీలు గుంజా వంశీధర్, భట్టు నాగమల్లేశ్వరి, ఆర్ఐ నాగబాబు, ఈవోపీఆర్డీ దేవరపల్లి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, వివిధశాఖల అధికారులు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

■ ఎమ్మెల్యే డీఎన్నార్ ప్రత్యేక పూజలు

కైకలూరు: దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా ఆటపాక కనకలింగేశ్వరస్వామి దేవస్థానంలో పార్వతీమాత గాయత్రీదేవి ఆలంకరణ ఆకట్టుకుంది. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) ప్రత్యేక పూజలు చేశారు. కైకలూరు శ్యామలాంబతల్లీ గాయత్రీదేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. పెద్దింట్లమ్మ దేవస్థానంలో అర్చకులు పేటేటి పరమేశ్వర శర్మ, నాగేశ్వరరావు, ఐలూరి వెంకటరామయ్య, శ్రీధర శాస్త్రీ పూజలు చేశారు. భుజబలపట్నంకు చెందిన సయ్యపురాజు గుర్రాజు, జానకీ దంపతులు పూజాలు చేశారు. ఆలయ ఈవో కేవీ గోపాలరావు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

■ ఆక్యుప్రెషర్ చికిత్స శిబిరం ప్రారంభం

కలిదిండి: స్థానిక కల్యాణి ఫంక్షన్ హాల్ నందు ఆక్యుప్రెషర్ వైబ్రేషన్ సుకోజ్, అయస్కాంత చికిత్సా శిబిరాన్ని సోమవారం ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్యుప్రెషర్ చికిత్సతో నాడులలో రక్తప్రసరణ సక్రమంగా జరుగుతుందన్నారు. ఆరు రోజుల పాటు ఈ శిబిరం కొనసాగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ బొర్రా సత్యవతి, వైస్ ఎంపీపీ కూసంపూడి కనకదుర్గారాణి, కట్టా నాగలక్ష్మి, మాజీ ఏఎంసీ చైర్మన్ నీలపాల భోగేశ్వరరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వురా శ్రీధర్, టౌన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, ఎంపీటీసీ నీలి సుమన్, మాజీ సొసైటీ చెర్మన్ వురా కళ్యాణి, తదితురులు పాల్గొన్నారు.

■ సీఐ బాధ్యతల స్వీకరణ

పామర్రు: పామర్రు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా సుభాకరరావు సోమవారం పదవీబాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన వెంకటనారాయణ పెనమలూరు సర్కిల్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామర్రు సర్కిల్ పరిధిలో పామర్రు, పెదపారుపూడి, గుడ్లవల్లేరు మండలాల్లో లా అండ్ ఆర్డర్‌ను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సర్కిల్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడేందుకు సిబ్బందితోత కలిసి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

■ పమిడిముక్కల సీఐగా కిషోర్‌బాబు

పమిడిముక్కల: పమిడిముక్కల సీఐగా ఎం.కిషోర్ బాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఏలూరు నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన చలపతిరావు గుడివాడ సీసీఎస్‌కు బదిలీపై వెళ్లారు. శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడతానని, ప్రజలకు అందుబాటులో ఉంటానని కిషోర్‌బాబు తెలిపారు. పోలీసు సిబ్బంది కిషోర్‌బాబుకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

■ ఆరోగ్యానికి చేతుల శుభ్రత అవసరం

గుడివాడ టౌన్: ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రత అవసరమని ఆర్డీఓ పి.పద్మావతి అన్నారు. సోమవారం మెప్మా ఆధ్వర్యంలో ప్రపంచ చేతుల పరిశుభ్రతా దినోత్సవం, బాల్య వివాహ నిరోధక దినోత్సవాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేతులు కడుక్కోవడం వలన ఆహారం తీసుకునే సమయంలో ఏ విధమైన చెడు బాక్టీరియా ఆహారం ద్వారా మనిషిలో ప్రవేశించే అవకాశం ఉండదన్నారు. చేతులు కడుక్కోనే విధానాలపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ, మెప్మా సీఎంఎం జీఎస్ సుజాత, సీడీపీఓ విజయ ఫ్లారెన్స్, టీఎల్ఎఫ్ అధ్యక్షురాలు మాదాసు వెంకట లక్ష్మీకుమారి, ఆశా వర్కర్లు, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

■ సోమేశ్వరాలయంలో పూజలు

కలిదిండి: మండలంలోని కోరుకొల్లు సోమేశ్వర స్వామి ఆలయంలో పార్వతీమాత మంగళగౌరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వలవల రాజా వెంకట సత్యనారాయణ, నాగలక్ష్మి, రమేష్, సత్యవాణి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వైభవంగా దేవీశరన్నవరాత్రులు



విజయదుర్గ అమ్మవారి దేవస్థానంలో అన్నపూర్ణాదేవిగా..



గుడివాడ తటివర్రు రోడ్డులో గాయత్రీదేవిగా..



వేమవరంలో లలితా త్రిపుర సుందరీ దేవిగా కొండలమ్మ

గుడివాడ టౌన్: పట్టణంలోని పలు దేవాలయాల్లో అమ్మవార్లను వివిధ రూపాల్లో సోమవారం భక్తుల దర్శనానికి ఉంచారు. స్థానిక నీలామహల్‌రోడ్‌లోని విజయదుర్గ అమ్మవారి దేవస్థానంలో, శ్రీ గౌరీశంకరస్వామి దేవస్థానంలో శ్రీ అన్నపూర్ణాదేవిగా, శ్రీ శంకర మందిరంలో శ్రీ గజలక్ష్మీ దేవిగా, భీమేశ్వర స్వామి దేవస్థానంలో(పెద్దశివాలయం) శ్రీ గాయత్రీ దేవిగా, కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ ధనలక్ష్మీ దేవిగా, పిన్నమనేని నగర్ లోని శ్రీ నాగదుర్గాదేవి అమ్మవారి దేవస్థానంలో గాయత్రీదేవిగా అమ్మవార్లను అలంకరించి భక్తులకు దర్శనానికి ఉంచారు.

గుడివాడరూరల్: దేవీశరన్నవరాత్రి మహోత్సవాలు సోమవారం కొనసాగాయి. తటివర్రురోడ్‌లో ఉత్సవాల్లో అమ్మవారు శ్రీగాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవ కమిటీ సభ్యులు బేతంశెట్టి వెంకటరవికుమార్, ఈశ్వర్, మసిముక్కు నాగరాజు(చంటి), నాగేశ్వరరావు పాల్గొన్నారు. చిన ఎరుకపాడులో శ్రీఅష్టలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు శ్రీగజలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ట్రస్టీ బొప్పూడి సుబ్రహ్మణ్యేశ్వరరావు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దేవస్థాన కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

లలితా త్రిపుర సుందరీదేవిగా కొండలమ్మ..

గుడ్లవల్లేరు: వేమవరం శ్రీ కొండలమ్మ తల్లి అమ్మవారు శ్రీ లలితా త్రిపురసుందరీ దేవిగా సోమవారం భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి సన్నిధిలో హోమాలను చేపట్టారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శాయన రవి, ఆలయ ఈఓ సురేష్, చైర్మన్ శేషం గోపి తదితరులు పాల్గొన్నారు.

గాయత్రీ దేవిగా అమ్మవారు

మండవల్లి: స్థానిక శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారం అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చారు. అరిగెల వెంకటేశ్వరరావు దంపతులు, అర్జా వీర వెంకట అయ్యప్పసాయి దంపతులు పీటలమీద కూర్చుని పూజలు చేశారు. ఆలయ అర్చకులు గూడూరి శ్రీనివాసరావు పూజలు జరిపించారు. కార్యనిర్వహణాధికారి శింగనపల్లి శ్రీనివాసరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు. స్థానిక రైల్వేస్టేషన్‌రోడ్డు నందు గల కోదండ రామాలయంలో శరన్నవరాతుల సందరర్భంగా అమ్మవారు గాయత్రీదేవిగా దర్శనమిచ్చారు. లోకుమూడి దత్తాశ్రమంలో శరన్నవరాత్రుల ఉత్సవాలు ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ గురజాడ ఉదయ్‌శంకర్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నారు.



పెదపూడిలో గాయత్రీ దేవిగా అమ్మవారు



పమిడిముక్కల్లో గాయత్రీదేవి అలంకారం



పామర్రు బుచ్చమ్మ ఆశ్రమంలో గాయత్రీ మాతగా పర్వత వర్ధనీదేవి



గురజలో బాలా త్రిపుర సుందరీదేవిగా..